మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

బుధవారం 3 జనవరి 2024 | పేజీలు 8

# అబద్ధాలు మోసాలే.. గత ప్రభుత్వ ఎజెండా

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్ :** అబద్ధాలు, మోసాలే గత ప్రభుత్వం ఎజెండాగా పనిచేసింది అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజల ప్రభుత్వం అయిన కాంగ్రెస్ పాలనలో ఈ నూతన సంవత్సరం సందర్భంగా అందరూ సుఖసంతోషాలతో ఐక్యమత్యం తో కలిసి మెలిసి జీవించాలి అని ఆయన ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో ప్రజలకు ఏ విధంగా మేలు జరుగుతుందో, అలాగే పథకాలకు మెరుగైన రీతిలో అందించి ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించేందుకు పనిచేస్తూ ముందుకు సాగుతాం అని ఆయన అన్నారు. బాసర ఐఐఐటి తరహాలోనే మహబూబ్ నగర్ నియోజకవర్గంలో ఐఐఐటి విద్యాకేంద్రం కూడా ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్ళండం జరిగింది. దానికి సంబంధించి ప్రభుత్వ భూములు గుర్తించి వివరాలు ఇవ్వాలని అధికారులకు సూచించడం జరిగింది అని ఆయన చెప్పారు, అలాగే, ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ను ఏర్పాటు చేయడానికి అన్ని రకాల కృషి చేస్తానని ఆయన చెప్పారు. ప్రత్యేకంగా ఈ ప్రభుత్వ లక్ష్యం విద్య వైద్యం మరియు ఉపాధి ఈ మూడు విభాగాల్లో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది అని ఆయన తెలిపారు. అందుకే ప్రస్తుతం ఉన్న జనరల్ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ గా మార్చుటకోసం ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తో చర్చించడం జరిగింది అని ఆయన అన్నారు. ఉపాధి అవకాశాలు యువతకు అందించేందుకు పేరు ప్రఖ్యాతలు గల ఐటి కంపెనీలతో చర్చలు జరుగుతున్నాయి అని ఆయన చెప్పారు. ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు అందించే కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు అని, ప్రతి ఒక్కరి వివరాలను వారి దగ్గర కు వెళ్లి నమోదు చేసి, దళారుల వ్యవస్థ ను రూపు మాపి అర్హులైన పేదలకు పథకాలను అందించాలనే లక్ష్యంతో ముందుకు పోతున్నాం అని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇల్లు విషయం లో చాలా తప్పిదాలు చేసారని, కొందరు అధికారులు కూడా డబ్బు లు తీసుకుని డబుల్ బెడ్రూం ఇల్లు కేటాయింపులు చేసినట్లు సమాచారం తన దృష్టికి వచ్చిందని ఆయన చెప్పారు. అలాంటి అధికారులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, అదే విషయంలో కలెక్టర్‌ని, జిల్లా ఎస్పీని కలిసి వివరించడం జరిగింది అని ఆయన చెప్పారు. అలాగే 523 సర్వే లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టా భూమి ఇస్తే, గత ప్రభుత్వం మభ్యపెట్టి లబ్దిదారుల నుంచి వాటిని లాక్కుని మోసం చేసింది అని ఆయన మండిపడ్డారు. బిఆర్ఎస్ పార్టీ ఎలక్షన్స్ కోసమే 12 నెలల్లో చేయాల్సిన అప్పును 8 నెలల్లోనే తీసుకుంది అని, ఆర్థిక వ్యవస్థ ను సర్వనాశనం చేసేవిధంగా, 1,30,000 కోట్ల రూపాయల ను గోదావరిలో పోసి తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను

మిగతా 2లో

# పార్టీలకతీతంగానే ప్రభుత్వ పథకాలు

- అభివృద్ధిలో అందరూ సమానం
- గణప సముద్రంలో భూములు కోల్పోయిన బాధితులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** ఇందిరమ్మ రాజ్యంలో పార్టీలకతీతంగా ప్రజాపాలన కొనసాగుతుందని, అభివృద్ధి పథకాల అమలులో అందరూ సమానమేనని వనపర్తి ఎమ్మెల్యే వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన అభయాస్తంఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా ఖిల్లా గణపురం మండల కేంద్రం లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పథకాల లబ్ధి కోసం తమకు అనుకూలమైన వారికి, తమ పార్టీ వారికే ప్రధాన తెచ్చేవారని, నేడు అలాంటి దుస్థితి రాదని ప్రభుత్వ పథకాల అమలులో అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని చెప్పారు. ఘణపురం గణపసముద్రం రిజర్వాయర్ ఏర్పాటు లో భూములు కోల్పోయే ప్రతి రైతుకు రాష్ట్రవ్యాప్తంగా నిర్మించిన రిజర్వాయర్ల ఏర్పాటులో భూములు కోల్పోయిన రైతులకు ఎంత నష్ట పరిహారం చెల్లించారో అంత నష్టపరిహారం ఖిల్లా ఘనపురం రైతులకు కూడా చెల్లించేం దుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని



మిగతా 2లో

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

## - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందిస్తామని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం కల్వకుర్తి మున్సిపాలిటీ లోని 6వ వార్డు సిలార్ పల్లిలో కౌన్సిలర్ విజయలక్ష్మి బుచ్చయ్య ఆధ్వర్యంలో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, ముందుగా గ్రామ దేవత అయిన బొడ్రాయికి కొబ్బరికాయ కొట్టిన అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి, స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారమైన 48 గంటల్లోనే రెండు గ్యారెంటీలు అమలు చేశామని గుర్తు చేశారు, మిగతా ఉన్న గ్యారెంటీలు ప్రజా పాలనలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయని ప్రజలకు సూచించారు, ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు పూర్తిస్థాయిలో అమలవుతాయని ఎవరు అపోహాలు చెందవద్దని తెలిపారు, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో ప్రగతి పథంలో ముందుకు పోతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అర్హులైన ప్రజలు దరఖాస్తులను అందజేయాలని నారాయణరెడ్డి సూచించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ప్రజలు ఎమ్మెల్యే కు విన్నవించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. అనంతరం ఠాగూర్ యూత్ ఆధ్వర్యంలో కౌన్సిలర్ తనయుడు సతీష్ సొంత ఖర్చులతో సమకూర్చిన 15 సైకిల్ లను 8, 10 తరగతి చదివే బాలికలకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అదేవిధంగా 140 మంది పేదలకు అమ్మ అన్నపూర్ణ కార్డుతో పాటు బియ్యాన్ని పంపిణీ చేశారు, అమ్మ అన్నపూర్ణ కార్డు ద్వారా ఒక్కొక్కరికి ఉచితంగా ఆరు నెలలకు ఒకసారి 108 కిలోల బియ్యం ఉచితంగా అందించడం జరుగుతుందని సతీష్ తెలిపారు. దాంతోపాటు యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో గ్రామంలో ఏర్పాటు చేసిన ఇస్తరాకులు తయారు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

మిగతా 2లో





# ప్రజాపాలనని సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**గద్వాల మేజర్ న్యూస్:** ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, సరిపడా దరకాస్తు ఫారాలు అందుబాటులో ఉంచామని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. మంగళవారం జిల్లాలోని ధరూర్ మండలం, ధరూర్ గ్రామం, గట్టు మండలపరిధిలో గొర్లఖాన్ దొడ్డి గ్రామంలో రైతు వేదికల లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రజల సంక్షేమాభివృద్ధి కొరకు ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో 5 గ్యారంటీల పథకాలు అర్హులైన ప్రతి లబ్దిదారుడికి అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తు ఫారముతో పాటు ఆధార్ కార్డు, తెల్లరేషన్ కార్డు జిరాక్స్ కాపి లను జతపరచాలని, ప్రజల నుండి తీసుకున్న ప్రతి దరఖాస్తుకు రశీదు అందజేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. దరఖాస్తులను నిశిత పరిశీలన చేయాలని, పూరించని ఖాళీలుంటే సమాచారం తెలుసుకుని పూరించాలని సూచించారు. కౌంటర్లు అన్నింటిని తిరిగి, కౌంటర్లలో సిబ్బంది పనితీరును, రిజిస్టర్లను దరఖాస్తులను పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్రాగునీరు, టెంటు, కుర్చీలు ఏర్పాటు చేయాలనీ అధికారులకు, సిబ్బందికి సూచించారు. దరఖాస్తులను అధికారులు జాగ్రత్తగా భద్రపరచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్.డి.సి సుబ్రహ్మణ్యం, ఎం.పి.డి.ఓ జబ్బార్, స్పెషల్ ఆఫీసర్ రమేష్ బాబు, సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వ ఎజెండా

(మొదటి పేజీ తరువాయి)

నిర్వీర్యం చేసింది అని ఆయన ఫైర్ అయ్యారు. ఆరు గ్యారెంటీల అప్లికేషన్లు విషయంలో ఎవరికి ఆందోళన అవసరం లేదు అని, ఈనెల 6తరువాత కూడా గ్రామ పంచాయతీలోను, మున్సిపల్ కార్యాలయం లోను వివరాలు సమర్పించవచ్చు అని ఆయన చెప్పారు. పారదర్శకంగా లబ్దిదారుల డాట 6వ తేది నుంచి క్రోడీకరించి, నిజమైన లబ్దిదారులకు సంక్షేమ ఫలాలు అందిస్తాం అని ఆయన తెలిపారు. అలాగే బుధవారం (నేడు) నాడు నా పుట్టిన రోజు సందర్భంగా ఎవరు కూడా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయరాదు అని, అవకాశం ఉంటే నోట్ బుక్స్ ఇస్తే వాటిని ప్రభుత్వ పాఠశాలల్లో సంక్రాంతి తర్వాత నియోజకవర్గ ప్రజల కానుకగా అందిస్తాం అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెపల్లి సురేందర్ రెడ్డి, సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, సుధాకర్ రెడ్డి, ఆజ్మత్ అలి, సిజె బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగానే ప్రభుత్వ పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన హామీ ఇచ్చారు. ఖిల్లా ఘనపురం మండలం నా దత్తత మండలం అని ఈ మండలంలోని ప్రతి గ్రామాన్ని ప్రత్యేకంగా దృష్టితో అభివృద్ధి పథంలో నడిపించేందుకు నేను కృషి చేస్తానని ఆయన అన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఒక్కొక్క రోజు వేల సంఖ్యలో దరఖాస్తు వస్తున్నాయని వీటన్నింటిని పరిశీలించి ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరే విధంగా చర్యలు చేపడతామని ఆయన అన్నారు. గత పాలకులు కేవలం మాటలతోనే అభివృద్ధి పదాన్ని చూపించారే తప్ప క్షేత్రస్థాయిలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయకపోవడం వలన ఈ దరఖాస్తుల వెలువ కొనసాగుతుందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరుతుందని, ఇందులో ఎలాంటి సందేహం లేదని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరమణ. మాజీ జెడ్పిటిసి సభ్యులు సోలిపురం రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటయ్య, డిప్యూటీ సర్పంచ్ యాదగిరి, వార్డు సభ్యులు జన్మ మధు, బాల్ రె డ్డి, మన్నెమ్మ, లింగస్వామి, తాసిల్దార్ పాండు, ఎంపీఓ రాజు, ఏవో మల్లయ్య, పంచాయతీ కార్యదర్శి రవితేజ రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సతీష్ ను ఎమ్మెల్యే అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఎమ్మెల్యే యువతకు సూచించారు, నారాయణరెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొంది మొదటిసారి కాలనీకి రావడంతో గ్రామ ప్రజలు శాలువాలతో ఘనంగా సన్మా నించారు. యాదవ సోదరులు గొర్రె పిల్లను బహకరించి అభిమానం చాటుకు న్నారు, ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆశ్రిత్ కుమార్, మాజీ సర్పంచ్‌లు ఆనంద్ కుమార్, సుదర్శన్ రెడ్డి, కౌన్సిలర్లు గోరటి శ్రీను, ఏజాస్, బాలు నాయక్, నాయకులు రమణారెడ్డి, దామోదర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, బొమ్ము ఆంజనేయులు, హనుమ నాయక్, వెంకట్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, నిశాంత్ రెడ్డి, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, మహిళా నాయకురాలు రేష్మ బేగం, ప్రజలు ఉన్నారు.

## మన్నే వెంకటరామిరెడ్డి మొదటి సంవత్సరీకానికి హాజరైన ప్రముఖులు



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** మహబూబ్నగర్ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి సోదరుడు మరియు మన్నే జీవన్ రెడ్డి తండ్రి స్వర్గీయులు మన్నే వెంకటరామిరెడ్డి మొదటి సంవత్సరిక కార్యక్రమంలో ప్రముఖ ఎంఎల్ఏలు అనిరుధ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వంశీచంద్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు మల్లు రవి, డీకే అరుణ, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, చిట్టెం రాం మోహన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర రెడ్డి, పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## భట్టి విక్రమార్కను కలిసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కురువ మదాసి రాఘవేందర్



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ పట్టణానికి చెందిన కురువ మదాసి రఘు ( రాఘవేందర్ ) మంగళవారం హైదరాబాదులో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాఘవేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ను మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు.

# క్రషర్ మిషన్ ఆపేయాలని కాలుష్య నియంత్రణ మండలికి చౌడూర్ రైతులు





**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** నవాబ్ పేట మండలం పరిధిలోని చౌడూర్ గ్రామ సమీపంలో ఏర్పాటు చేసే క్రషర్ మిషన్ ద్వారా చుట్టూ ఉన్న రైతులకు జీవరాశులకు పండించే పంటలకు భారీ ఎత్తున నష్టం జరిగుతుందని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయ అధికారులు యంఎస్ కృష్ణ ఆదిత్య ఆ గ్రామ రైతులు ప్రజలు ఫిర్యాదు చేశారు.క్రషర్ మిషన్ ఏర్పాటు చేస్తే రైతులు ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులు అధికారులు గమనించాలి అని అన్నారు.గతంలో జిల్లా కలెక్టర్ కు తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంజనేయులు నీలి పోచయ్య నీలి రాములు ఎల్లయ్య చంద్రయ్య నర్సయ్య భీమయ్య నర్సింహులు జంగయ్య అజ్మత్ కృష్ణ రామస్వామి సుధాకర్ అమరెష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బాస్కెట్ బాల్ టోర్నీకి రాష్ట్రజట్టుకు ఎంపికైన కల్వకుర్తి క్రీడా కుసుమం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్మన్ ఎడ్మ సత్యం కుమారుడు యడ్మ రామచంద్ర రెడ్డి బాస్కెట్ బాల్ క్రీడలో రాణిస్తూ కల్వకుర్తి పేరును జాతీయ స్థాయిలో వినిపించేలా చేశాడు.బాస్కెట్ బాల్ క్రీడలో తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు.హైద్రాబాద్ లోని సెయింట్ పాల్స్ స్కూల్ లో 8వ తరగతి చదువుతున్న రామ చంద్రారెడ్డి ఈ నెల 3 నుంచి 7వరకు చతిష్ ఘర్ రాష్ట్రంలోని రాయిపూర్ సమీపంలోని రాజనందన్ ఘాప్ లో జరిగే 67వ స్కూల్ గేమ్స్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్ లో అండర్ 14 విభాగం లో తెలంగాణ రాష్ట్ర జట్టు కు ప్రాతినిథ్యం వహిస్తున్నారు.జాతీయ స్థాయిలో జరిగే బాస్కెట్ బాల్ టోర్నమెంట్ లో దేశంలోని 44జట్లు పాల్గొంటాయి. రామచద్ర రెడ్డి జాతీయ స్థాయిలో ఎంపిక కావడం పట్ల పలువురు క్రీడాకారులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

# జాతీయస్థాయి సాహస క్యాంపులో ఎంవిఎస్ విద్యార్థి




**మగబూబ్ నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ వయోజన, క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న - అడ్వెంటివ్ క్యాంప్ ఆఫ్ ఎవిఎస్ డిగ్రీ కళాశాల, ఎన్ ఎస్ ఎస్-5 వాలంటీర్ నవీన్ కుమార్ పాల్గొంటున్నాడు. గత సంవత్సరం డిసెంబర్ 30 నుండి ఈ నెల 8 వరకు నిర్వహించే పదిరోజుల క్యాంపులో ట్రెక్కింగ్, రాక్ క్లైంబింగ్, రాపెలింగ్, వ్యాలీ క్రాసింగ్, ప్రమాద సమయంలో ప్రాణనష్టం జరగకుండా వ్యక్తులను కాపాడడం మొదలగు వాటిపై వాలంటీర్లకు శిక్షణ ఇస్తారు. భూమికి 9000 అడుగుల ఎత్తులో వున్న నార్మండ, హిమచల్ ప్రదేశ్ రాష్ట్రంలో -4:4 నుండి ం3ళీళీ ఉష్ణోగ్రతలు వున్నప్పటికి నాలుగు రాష్ట్రాలనుండి వచ్చిన వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గోనడం విశేషం. కళాశాల ప్రిన్సిపాల్ డా పద్మావతి, వైస్ ప్రిన్సిపాల్ శివలీల,సత్యనారాయణ గౌడ్, కామర్స్, విభాగ అధిపతి ఈశ్వరయ్య, ఎన్ ఎస్ ఎస్ యూనిట్స్ ప్రోగ్రాం అధికారి నాగరాజాచారి మరియు ఇతర అధ్యాపకులు విద్యార్థి నవీన్ ను అభినందించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తాం : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని ఎల్లికట్ట గ్రామంలో మంగళవారం సర్పంచ్ జాజాల రమాదేవి అధ్యక్షతన నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలు తమ దరఖాస్తులను గ్రామానికి వచ్చిన అధికారులకు అందజేసి సంక్షేమ ఫలాలను పొందాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డిని గ్రామ ప్రజలు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఇబ్రహీం, కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్ గోరటి శ్రీను, మాజీ సర్పంచ్ లు రాకేష్ కుమార్, జిల్లెల్ల రాములు, అధికారులు, సిబ్బంది , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు ప్రజల సమస్యలను పరిష్కరించి వారి మోములో సంతోషం నింపాలి

## - కలెక్టరేట్ కేక్ కట్ చేసి ప్రజలకు ,అధికారులకు శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** నూతన సంవత్సరంలో అన్ని శాఖల ఉన్నతాధికారులు ఆయా శాఖలకు సంబంధించిన ప్రజల సమస్యలు పరిష్కరించి వారి మోములో సంతోషం నింపాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్లో జిల్లా అధికారులతో సమావేశమై అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2024 సంవత్సరంలో అధికారులు వారి సిబ్బంది అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అనుకున్న పదోన్నతులు, బదిలీలు జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అదే సమయంలో కాలం మారుతుందని, మారుతున్న సాంకేతిక యుగంలో అధికారులు సైతం తమ నైపుణ్యాన్ని పెంచుకొని ప్రజల సమస్యలు పరిష్కరించి వారి మోములో సంతోషాలు నింపాలని అప్పుడే మన ఉద్యోగానికి సార్థకత ఉంటుందన్నారు. ప్రభుత్వం ద్వారా అమలు చేసే అన్ని సంక్షేమ అభివృద్ధి పథకాలను అర్హులైన చివరి లబ్ధిదారునికి అందించే విధంగా నిబద్ధత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉదయం నుండే అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్ , అదనపు కలెక్టర్ యస్.తిరుపతిరావు తో పాటుగా జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ కు పుస్తకాలు, డిక్షనరీలు, పూల మొక్కలు, బోకే లు ఇస్తూ ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపారు.

# అదనపుకలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఉన్నతాధికారులు



నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్: అదనపు కలెక్టర్ కె.సీతారామారావుకు మంగళవారం కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ కె. సీతారామారావు చాంబర్‌లో ఉన్నతాధికారులు పుష్పగుచ్ఛం అందజేసి 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ఉద్యోగస్థులు కలిసికట్టుగా పనిచేసి ప్రజలకు ఉత్తమ సేవలు అందించాని తెలిపారు. ప్రభుత్వ లక్ష్యం కోసం వేగవంతమైన పనులు చేయాలని ఆదేశాలను జారీ చేశారు. అన్ని శాఖలలోని అధికారులు తమ పరిధిలోకి వచ్చే అంశాలను పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ చంద్రశేఖర్, %=ఇూ% లు రామ్ రెడ్డి, శ్రీనివాస్ సూపరింటెండెంట్ లు కార్తీక్, జాకీర్ ఆలీ, కలెక్టర్ సీసీ ఖాజ, టెక్నికల్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన యువనేత అభిమన్యు రెడ్డి




**రాజాపూర్, మేజర్‌న్యూస్:** రాజాపూర్ మండలంలోని చోక్కంపెట్ గ్రామానికి చెందిన కుమ్మరి బాలరాజు కూతురు లిథిక మొదటి పుట్టినరోజు వేడుకలకు మంగళవారం హాజరైన భారత రాష్ట్ర సమితి జడ్చర్ల నియోజకవర్గ యువ నాయకులు చించోడు అభిమన్యురెడ్డి చిన్నారి పాపను ఆశీర్వదించారు. చిన్నారి నూరేళ్లుఆయురారోగ్యాలతో, చల్లగా వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. యువ నాయకులు చించోడు అభిమన్యురెడ్డి వెంట ఆయా గ్రామాల సర్పంచ్లు, ఉపసర్పంచ్, వార్డుమెంబెర్స్, భారత రాష్ట్ర సమితి నాయకులు, యూత్ వింగ్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

## సంగిరెడ్డి బాల్ రేడ్డినీ పరామర్శించిన దేవరకద్ర ఎమ్మెల్యే



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని ముచ్చింతల గ్రామానికి చెందిన సంగిరెడ్డి బాల్ రేడ్డి అనారోగ్యంతో జూబ్లీహిల్స్ లోని అపోలో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకొని హాస్పిటల్ కి వెళ్లి, సంగిరెడ్డి బాల్ రేడ్డిని పరామర్శించిన దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ముచ్చింతల గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## రాజాపూర్ జాతీయ రహదారిపై బొలెరో వాహనం బోల్తా



**రాజాపూర్, మేజర్‌న్యూస్:** హైదరాబాద్ నుంచి జడ్చర్ల వైపు వెళ్తున్న బొలెరో వాహనం మంగళవారం రాజాపూర్ గ్రామ శివారులోని విజయ టెక్స్టైల్స్ పరిశ్రమ ఎదురుగా గల జాతీయ రహదారిపై బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు, దీంతో కాసేపు జాతీయ రహదారిపై వెళ్లే వాహనాలకు ఇబ్బంది తలెత్తడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా రాజాపూర్ పోలీసులు తగు చర్యలు తీసుకున్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్‌ఓసీ అందచేసిన ఎమ్మెల్యే కార్యాలయ బృందం



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి నియోజకవర్గం గోపాల్ పేట మండలం పోలికేపాడు గ్రామానికి చెందిన చెన్నమ్మ అస్వత్రి చికిత్స కోసం మంగళవారం హైదరాబాద్ ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి 2లక్షల చెక్కును అందజేశారు. వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి చొరవతో గోపాల్ పేట మండలం పొలికేపాడు గ్రామానికి చెందిన చెన్నమ్మ కు సీఎం ఆర్ ఎఫ్ కింద 2లక్షలు మంజూరు చేయించారు. ఈ చెక్కును హైదరాబాద్ ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది బాధిత కుటుంబానికి అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి కి,గోపాల్ పేట కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యశీలా రెడ్డి కి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా సమస్యలను గ్రామ స్థాయిలో గుర్తించి అక్కడే పరిష్కరిస్తాం

### - ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్






**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్ :** ప్రజాపాలన కార్యక్రమంలో అభయ హస్తం సంక్షేమ పథకాల దరఖాస్తుల తో పాటు ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నా అక్కడే ఏర్పాటు చేసిన ప్రతేక కౌంటర్ లో దరఖాస్తులు ఇవ్వాల్సిందిగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ సూచించారు. ప్రజా పాలనలో భాగంగా మంగళవారం ఉదయం వనపర్తి మండలంలోనీ నాచహల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను గ్రామస్థాయిలో గుర్తించి అక్కడే పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని తెలిపారు. అభయ హస్తం దరఖాస్తులతో పాటు ప్రజల వ్యక్తిగత సమస్యలు లేదా గ్రామ సమస్యలు ఉంటే తెల్ల కాగితం పై రాసి ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ లో ఇవ్వాలని ప్రజలను కోరారు. దరఖాస్తు లో రాసిన ప్రతి అక్షరం వారి బాధలు, సమస్యలు ఉంటాయని అందువల్ల అధికారులు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వారి సమస్యలను గ్రామస్థాయిలో నే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఒకవేళ గ్రామ స్థాయిలో పరిష్కారం కానిపక్షంలో తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అభయ హస్తం దరఖాస్తులు ఎలా పూరించాలి అనే విషయం చాలా మందికి తెలియదని అందువల్ల గ్రామంలోని చదువుకున్న యువత ఫారాలు నింపడంలో సహకరించాలని కోరారు. దరఖాస్తు ఫారం తో పాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు జీరాక్స్ పొందుపరచి ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి కిచ్చా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు అని గ్రామాలు, తండాల్లో తిరిగి ప్రజల సమస్యలు గుర్తించడం జరిగిందన్నారు. సంక్షేమ అభివృద్ధి పథకాలు నిరుపేద, బడుగు బలహీన అణగారిన ప్రజలకు అందించేందుకు ప్రజా పాలన అనే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించుకోవడానికి కార్యాలయాల చుట్టూ తిరగనవసరం లేదని, ప్రజా పాలన కార్యక్రమం కింద అధికారులు, ప్రజాప్రతినిధులే ప్రజల వద్దకు వచ్చి దరఖాస్తులు తీసుకుంటారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. మిగిలిన హామీలను ప్రజాపాలన కార్యక్రమం కింద దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు. వృద్ధాప్య పింఛన్లు రూ: 2వేల నుంచి రూ: 4వే లకు పెంపు, రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, కౌలు రైతులకు సంవత్సరానికి రూ: 12 వేల ఆర్థిక సహాయం, అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. నాచహల్లి గ్రామంలో సి.సి రోడ్లు, డ్రైనేజ్ సిస్టం అస్తవ్యస్తంగా ఉందని వీటిని బాగు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. అంతకుముందు జిల్లా యువజన సర్వీసుల శాఖ జిల్లా అధికారి సుధీర్ రెడ్డి ముఖ్యమంత్రి సందేశాన్ని సభలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుదర్శన్, గ్రామ సర్పంచి మంద శశిరేఖ, ఉప సర్పంచి అబ్దుల్లా, ప్రజలు పాల్గొన్నారు.

## అభయహస్తంకు అపూర్వ స్పందన


కేతేపల్లి గ్రామంలో దరఖాస్తులు ఇచ్చేందుకు తండోపతండాలుగా వచ్చిన గ్రామస్తులు

**పానగల్ (మేజర్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని, అభయాసం 6 గ్యారంటీల పథకాల కోసం ప్రజలు దరఖాస్తులను చేసుకుంటున్నారని మండల ప్రత్యేక అధికారి వనపర్తి జిల్లా మత్స్య శాఖ ఏడి రెహమాన్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని జమ్మాపూర్ కదిరేపాడు కేతేపల్లి గ్రామాలలో ప్రజాపాలన గ్రామసభలు కొనసాగాయి. జమ్మాపూర్ గ్రామంలో తహసిల్దార్ రామ్ బాయి, కదిరేపాడు గ్రామంలో ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, కేతేపల్లి గ్రామంలో ఇంచార్జ్ ఎంపీడీవో రఘురాములు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. మండల ప్రత్యేక అధికారి రహమాన్ మూడు గ్రామాలలో కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన కేతేపల్లి గ్రామంలో విలేకరులతో మాట్లాడారు. దరఖాస్తులు ఇచ్చుకునేందుకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు విభూది లక్ష్మయ్య అనిత శ్రీనివాస్ రెడ్డి చెన్నమ్మ నాగరాజు , వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ క్రీడాకారినికి ఎల్ ఓసీ అందచేసిన హైదరాబాద్ ఎమ్మెల్యే కార్యాలయ బృందం



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** వనపర్తి మండలం చిట్యాల గ్రామ తూర్పు తాండ కు చెందిన క్రీడాకారిని శాంత కుమారికి అస్వత్రి చికిత్స కోసం మంగళవారం హైదరాబాద్ ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది లక్షల చెక్కును అందజేశారు. వనపర్తి ఎమ్మెల్యే మేఘరెడ్డి చొరవతో సీఎం ఆర్‌ఎఫ్ లక్ష మంజూరు చేయించారు. ఇట్టి ఎల్‌ఓసీ చెక్కును హైదరాబాద్ ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది బృందం శాంత కుమారి, ఆమె తల్లికి అందచేశారు.అనంతరం తమకు సహకరించిన తూడి నవనీత్ రెడ్డి, చిట్యాల రఘుపతి రావు, మూడావత్ గోపాల్ కు క్రీడాకారిణి శాంతకుమారి కృతజ్ఞతలు తెలిపారు.

## పియు అధ్యాపకుడు గురుస్వామికి డాక్టరేట్



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** పాలమూరు విశ్వవిద్యాలయం జంతుశాస్త్ర విభాగంలో గత దశాబ్ద కాలంగా అధ్యాపకుడిగా సేవలందిస్తున్న సిరిగిరి గురుస్వామికి డాక్టరేట్ పట్టా ప్రకటిస్తున్నట్లు ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి మంగళవారం నాడు ఓ అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు .వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం చెలిమిళ్ళ గ్రామనివాసి గురుస్వామి కడు నిరుపేద వ్యవసాయ కూలీలైన సిరిగిరి భీమన్న మణెమ్మ దంపతులకు జన్మించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి జంతుశాస్త్రంలో ఎం ఎస్ సి తో పాటు బి.ఎడ్ పట్టాను కూడా సాధించి ఉన్నత విద్య బోధనకు కావలసిన సెట్ అర్హతను కూడా పొంది పాలమూరు విశ్వవిద్యాలయంలో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గావిధులు నిర్వహిస్తున్నాడు. బోధనతోపాటు యూనివర్సిటీకి సంబంధించి వివిధ అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.జంతు శాస్త్ర విభాగధిపతిగా పనిచేశారు. జంతుశాస్త్ర విద్యార్థులకు వ్యవసాయ కీటక శాస్త్రాన్ని బోధిస్తూ, వ్యవసాయ రంగంపై పరాన్న కీటకాల నివారణ పై అవగాహన పెంపొందిస్తున్నారు. డైవర్సిటీ అండ్ ఎకాలజీ ఆఫ్ స్పైడర్ ప్యాన ఇన్ డిఫరెంట్ ఆగ్రో ఎకోసిస్టమ్స్ ఆఫ్ మహబూబ్నగర్– తెలంగాణ అనే అంశంపై విస్తృత పరిశోధన చేసినందుకుగాను ఉస్మానియా విశ్వవిద్యాలయం జంతుశాస్త్ర విభాగం నుండి డాక్టరేట్ లభించింది. జంతు శాస్త్ర విభాగాధిపతి ఆచార్య మాధవి(ఓ యూ) పర్యవేక్షణలో గురు స్వామి పిహెచ్డి పరిశోధన చేశాడు. గురుస్వామి జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో పలు పరిశోధన పత్రాలను సమర్పించి విద్యారంగా నిపుణులచే ప్రశంసలు అందుకున్నారు .తనకు డాక్టరేట్ వచ్చిన సందర్భంగా పి యు వి సి, రిజిస్ట్రార్ లను కలసి పుష్పగుచ్చం అందించారు. గురుస్వామి భవిష్యత్తులో మరిన్ని పరిశోధన పత్రాలు రూపొందించి ఉత్తమ అధ్యాపకుడిగా ఎదగాలని వీసి లక్ష్మీకాంత్ రాథోడ్, రిజిస్టర్ మంగతాయారు, ఓఎస్డి అధ్యాపకులు గురు స్వామిని అభినందించారు.

## జడ్పీటీసీ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ జడ్పీటీసీ వెంకటేశ్వరమ్మ కుటుంబసభ్యుడు దశరథ రెడ్డి ఇటీవలమృతి చెందారు. మంగళ వారం మహబూబ్‌నగర్ మండలం పోతన్‌పల్లి గ్రామంలో కుటుంబ సభ్యులను మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు రామ్ మోహన్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, సీనియర్ నాయకులు రవిందర్ రెడ్డి, పీఏసీ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు పాండు రంగారెడ్డి, రాఘవేందర్ గౌడ్, దేవేందర్ రెడ్డి, ఖాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి స్వామివారి అక్షింతలు



**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట మండలం ఏదుట్ల గ్రామంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సీతారాముల వారి అక్షింతలు ఇంటింటికి అందజేసే కార్యక్రమం నిర్వహించారు అయోధ్యలో శ్రీరామ మందిరం పూర్తి కావాల్సిన సందర్భంగా అందజేయాలన్న అయోధ్య శ్రీరామ క్షేత్ర ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడునని అందులో భాగంగా గ్రామంలో ఇంటింటికి పంచడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో తిరుపతిరెడ్డి నారాయణ యాదవ్ అశోక్ రెడ్డి ఎంపీటీసీ బాల్రెడ్డి అరుణ శ్రీలత జైపాల్ రెడ్డి శ్రీధర్ రావు అరవింద రెడ్డి బలిజ లింగం వీరశేఖర్ ఆచారి వెంకటేశ్వరరావు రాజేశ్వరరావు శివుడు రఘునాథ్ రెడ్డి శ్రీనివాసరావు రాఘవాచారి కిషోర్ రావు రాజేష్ ఆచారి దక్షిణామూర్తి కోటేశ్వర్ గౌడ్ చాకలి నరసింహ శ్రీనివాసులు శ్రీశైలం ధర్మయ్య వజ్ర లింగం యాదగిరి శెట్టి సుధాకర్ రెడ్డి చెన్నమ్మ శేఖర్ గౌడ్ వెంకటరెడ్డి నీలంబర్రావు తదితరులున్నారు.

## గోపాలపేటలో 1759 దరఖాస్తులు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో 17 59 దరఖాస్తులు స్వీకరించినట్లు ఎంపీడీవో హుస్సేన్ అప్ప ఎంపీపీ సంధ్యలు తెలిపారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మంద భార్గవి సర్పంచ్ శ్రీనివాసులు మండల ప్రత్యేక అధికారి రమణ తహసిల్దార్ శ్రీనివాసులు సింగల్ విండో చైర్మన్ రఘు యాదవ్ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ కోఆప్షన్ సభ్యుడు మతిన్ ఉపసర్పంచ్ శివ ఎంపీటీసీ కేతమ్మ ఉన్నారు.

## వీధి కుక్కల దాడిలో నాలుగు మేకలు మృతి



**మిడ్జిల్ మెజర్‌న్యూస్:** వీధి కుక్కల దాడిలో నాలుగు మేకలు మృతి చెందిన సంఘటన మిడ్జిల్ మండల కేంద్రంలోని శివారులో మంగళవారం మధ్యాహ్నాం చోటుచేసుకుంది బాధితురాలు రాగుల బాలమ్మ తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగానే మేకలను మేపడానికి గ్రామ శివారులో ఉన్న పొలంలో మేపుతుండగా గ్రామం నుండి వచ్చిన వీధి కుక్కలు ఒక్కసారిగా మేకల పై దాడి చేయడంతో నాలుగు మేకలు మృతి చెందాయి బాధితురాలు లబోదిబో మంటూ రోధించడంతో అటుగా వెళ్తున్న రైతులు వెంబడించడంతో పారిపోయాయి బాధితురాలికి దాదాపుగా 30 వేల నష్టం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# నూతన లక్ష్యాలను నిర్దేశించుకుని పని చేయాలి

- వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు
- జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** నూతన లక్ష్యాలను నిర్దేశించుకుని పోలీసులు పనిచేయాలని జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి చెప్పారు. నూతన సంవత్సరం 2024 సందర్భంగా వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయం లో జిల్లా పోలీస్ అధికారులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గడిచిన సంవత్సరం పోలీసు శాఖలో ఎన్నో నూతన ఒడవడికలను, ఆధునాతన సాంకేతికతను అందించడమే కాకుండా సిబ్బంది యొక్క పూర్తి స్థాయి విధి నిర్వహణ కు ఎంతో దోహద పడిందన్నారు. లా అండ్ ఆర్డర్ పోలీస్ అధికారులకు నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలు చట్టపరిదిలో పరిష్కారం చేస్తూ ప్రజలతో మంచి సంబంధాలు కలిగి ఉండే అవకాశం ఉంటుందని ఆమే చెప్పారు. బేసిక్ పోలీసింగ్ విధానాన్ని అవలంబిస్తూ ప్రజలకు మరింత చేరువ అవ్వాలని ఆమే సూచించారు. ఈ నూతన సంవత్సరం లో కూడా అదేశైలిలో అధికారులు, సిబ్బంది వ్యక్తిగత, వృత్తిపరంగా నూతన లక్ష్యాలను నిర్దేశించుకుని పని చేయాలన్నారు. తరచూ ఒత్తిడితో కూడిన పరిస్థితుల్లో చేసే పనితో పాటు ఆరోగ్యం విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గత సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు స్వేచ్ఛ, ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎన్నికలు నిర్వహిండంలో కృషి చేసిన అదికారులకు ప్రత్యేక అభినందనలు ఆమే తెలియజేశారు. అదేవిధంగా రాబోవు ఎలక్షన్లకు కూడా అధికారులు ,సిబ్బంది సన్నద్ధంగా ఉండాలని ఆమే సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయ పరిపాలన అధికారి తాజుద్దీన్ , డిఎస్పీ ఆనంద రెడ్డి , జిల్లా ఎస్ బీ సిఐ శ్రీ మధుసూదన్ , అర్ ఐ లు శ్రీ నివాస్ , అప్పలనాయుడు జిల్లా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ డి చంద్రయ్య ఆశయాలను కొనసాగిస్తాం

- సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయ రాములు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఐదు దశాబ్దాలు పేద ప్రజల పక్షాన అలుపెరుగని పోరాటం సాగించిన సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు, వనపర్తి జిల్లా మాజీ కార్యదర్శి దివంగత కామ్రేడ్ డి చంద్రయ్య ఆశయాలను కొనసాగిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయ రాములు అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కార్యాలయంలో డి చంద్రయ్య ప్రథమ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. జీవితకాలం పార్టీ కోసం, ప్రజల కోసం పరి తపించారన్నారు. వనపర్తి లో సిపిఐ కి గొప్ప పేరు తెచ్చారన్నారు. అన్యాయం ఎక్కడ జరిగితే అక్కడ ఆయన కనిపించారన్నారు. స్నేహా ఫుట్ పా త్ వర్కర్స్ కోసం పోరాడి చెప్పులు కుట్టే వృత్తి స్థలం ఇప్పించారన్నారు. మారెమ్మ కుంటలో దళితుల స్థలం కోసం పోరాడారన్నారు. వనపర్తి లో గ్యాస్ పైప్ లైన్ ఏర్పాటును నిరసిస్తూ చేసిన పోరాటం లో విజయం సాధించి రైతులకు ప్రజలకు మేలు చేశారన్నారు. పేదలకు ఇల్లు, ఇళ్ల స్థలాల కోసం పోరాడారన్నారు. పలు సందర్భాల్లో కార్మికులు ప్రమాదాలలో చనిపోతే యాజమాన్యంపై పోరాడి నష్టపరిహారం ఇప్పించి న్యాయం చేశారన్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో డాక్టర్ల నిర్లక్ష్యంతో పేద రోగులు చనిపోతే పోరాడి పరిహారం ఇప్పించిన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. సిపిఐ పార్టీ కార్యాలయం నిర్మాణంలో కీలక పాత్ర పోషించారన్నారు. పేద ప్రజల సేవే ఊపిరిగా ఆయన జీవించారని, సమ సమాజం కోసం తప్పించారని, ఆయన పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకం, ఆదర్శప్రాయం అన్నారు. వనపర్తి లో డి చంద్రయ్య స్మారక గ్రంథాలయం నిర్మించాలన్నారు. దళిత వర్గంలో పుట్టి తాపీ మేస్త్రి గా జీవితం ప్రారంభించి అంచలంచలుగా రాష్ట్రస్థాయికి ఎదిగారని కీర్తించారు. పట్టుదలకు మారుపేరని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి సురేష్ శ్లాఘించారు. ఆయన లేని లోటు తీర్చలేనిదని, పోరాటయోధుడు డి చంద్రయ్య అని జిల్లా కార్యవర్గ సభ్యులు జె. చంద్రయ్య ,రాబర్ట్, మోష, ఎర్ర కుర్మయ్య, కృష్ణయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో గంధం నాగరాజు, పి కళావతమ్మ,జె. చంద్రయ్య, సురేష్, రమేష్, రాజనగరం కృష్ణయ్య, రాబర్ట్, మోష,మల్లేష్, రాజు, నిర్మల దేవి, కొండన్న, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగం పై ప్రభుత్వం దృష్టిపెట్టాలి దృష్టి పెట్టాలి

- జీవో 317 వల్ల స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి
- టీఎస్‌యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణలో రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య



**తిమ్మాజిపేట, మేజర్‌న్యూస్:** నూతన ప్రభుత్వం విద్యారంగంపై దృష్టి సారించి విద్యారంగంను బాగుచేయాలని పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిస్కరించాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య డిమాండ్ చేశారు. టీఎస్ యుటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను తిమ్మాజీపేట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎఫ్‌ఎల్‌ఎన్ మండలనోడల్ ఆఫీసర్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ శెట్టితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో 317 ఆధారంగా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులందరికి న్యాయం చేయాలని కోరారు. ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్స్ పై ఉన్న న్యాయపరమైన చిక్కులు తొలగించి ఈ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని పండిట్, పిఇటి పోస్టుల అప్గ్రేడేషన్ సమస్యను పరిస్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు. పాఠశాలలో పారిశుధ్య కార్మికులను నియమించాలని కోరారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు సుప్రీంకోర్టు తీర్పుకు అనుగున్నంగా సమనపనికి సమాన వేతనం ఇవ్వాలని వారికి మినిమం బేసిక్ పే అమలు అయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎండి నసీర్ ఎం శ్రీనివాస్ టీఎస్ యుటిఎఫ్ మండల నాయకులు లక్ష్మణ్ యాదగిరి రాధాకృష్ణ లక్ష్మీ కాంత్ సమీర్ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు అనిత భాగ్యలక్ష్మి అమరసింహ్మా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి నవీన్ స్నేహలత ప్రసన్న లక్ష్మీ గీతాంజలి హారిక వెంకట్ లక్ష్మీ ప్రసన్నకుమారి అశోక్ విజయ లక్ష్మి గీత పాల్గొన్నారు.

## గ్రామాలలో కొనసాగుతున్న ప్రజాపాలన



**వంగూరు మేజర్‌న్యూస్:** మండలంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమం సంబంధిత అధికారులు కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం మండల పరిధి లోని ఉల్పర మిట్టసద గోడు ఉమ్మాపూర్ వెంకటాపూర్ గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుచనున్న అభయహస్తం గ్యారెంటీలఅమలుకై ప్రజల నుండి అధికారులు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఆయా గ్రామాల్లోని ప్రజలు ఆరు గ్యారెంటీల అమలు కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి కెవిఎన్ రెడ్డి ఆయా గ్రామాల్లో పర్యటించి ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొంటూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలహామీలను తప్పకుండా నెరవేరుస్తామనిఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కృష్ణ సర్పంచులు ఆంజనేయులు సంపత్ శ్రీనివాస్ రెడ్డి వేమారెడ్డి గోపాల్ రెడ్డి హరీష్ రెడ్డి వెంకట్ రెడ్డి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో వచ్చిన ప్రతి దరఖాస్తు తీసుకోవాలి
## అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్



**దామరగిద్ద మేజర్ న్యూస్:** ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తుల పరిశీలించి తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంకు మిత్తల్ అన్నారు. మంగళవారం మండలంలోని సజ్జనాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులను స్వీకరించి రసీదు అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అనంతరం ఎంపీపీ స్కూల్ తనికి చేసి ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం మరుగుదొడ్ల తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు లాగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు.

## అంతర్జాతీయ పరిశోధన ఉత్సవాల
## రిసోర్స్ పర్సన్‌గా టీఎం శ్రీధర్



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** దేశరాజధాని న్యూఢిల్లీకి సమీపంలో గల ఫరీదాబాద్‌లో ఈనెల 17వ తేదీ నుంచి 20వ తేదీ వరకు కేంద్ర ప్రభుత్వం, హర్యానా రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞాన భారతి సంస్థలు సంయుక్తంగా నిర్వహించేఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌కు మండల పరిధిలోని యన్మంగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు గా పనిచేస్తున్న టీఎం శ్రీధర్ రీసోర్స్ పర్సన్ గా ఎన్నికయ్యారు అని ఆయన తెలిపారు.భౌతిక శాస్త్ర బోధన పద్ధతులు,ప్రయోగాలపై దేశంలో ఎంపిక చేసిన 300 ఉపాధ్యాయులకు రిసోర్స్ పర్సన్ గా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.శ్రీధర్ ఎంపిక పట్ల డీఈవో రవిందర్, ప్రధాన ఉపాధ్యాయులు హర్షం వ్యక్తంచేశారు.

## సీఎంకి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే



**అలంపూర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ప్రత్యేకంగా అన్ని అభివృద్ధి కార్యక్రమాలలో ముందు కు కొనసాగాలని 2024 సంవత్సరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన తీసుకువెళ్లాలని ముఖ్యమంత్రిని ఆయన నివాసంలో మర్యాదపూ ర్వకంగా అలంపూర్ కాంగ్రెస్ పార్టీ మాజీఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ తన కుటుంబసభ్యులతో కలిసి ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రజలకు అన్ని విధాల మంచి చేకూరాలని మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

# కోనేరు పంచాయతీ కార్యదర్శికి నోటీసులు జారి చేసిన తాసిల్దార్

**అల్లంపూర్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గత నెల 28వ తేదీ నుండి రాష్ట్ర ప్రజలకు ఆరు గ్యారెంటీలను ప్రతి గ్రామపంచాయతీలలో ప్రజలకు అమలు చేసి ప్రత్యేకంగా పంచాయతీ ఆవరణలో ప్రజల దరఖాస్తులను తీసుకోవాలని అలాగే ప్రజలకు గ్రామపంచాయతీలలో ప్రత్యేకంగా గ్రామపంచాయతీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ఆరు గ్యారెంటీ ల బ్యానర్ను ఏర్పాటు చేయకుండా ఆ ప్రాంతంలో తాగునీరు కుర్చీలు ఏర్పాటు చేయకుండా చాలా నిర్లక్ష్యం వహించారని ఆ గ్రామ పంచాయితీ కార్యదర్శి అల్లంపూర్ తాసిల్దార్ మంజుల మెమో జారీ చేయడం జరిగిందని గత నెల 29వ తేదీన అల్లంపూర్ తాసిల్దార్ పంచాయతీ కార్యదర్శికి మెమో జారీచేసి సమాధానం ఇవ్వాలని తెలపడంతో ఆ గ్రామంలో రాజకీయ వాతావరణ కోణంలో ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ఏర్పాటు చేయడంలో చాలా నిర్లక్ష్యం వహించారని ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి పై ఆరోపణలు వెలువత్తాయి. ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఆరు గ్యారంటీ పథకాలపై ప్రజలకు మంచి చేకూరాలని కోణంలో ప్రవేశపెట్టిన పథకాలను ఆ గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి ఎంతో నిర్లక్ష్యంగా వ్యవహరించాలని మొట్టమొదటి రోజే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూచనలను అమలు చేయకుండా నిర్లక్ష్య ధోరణి అవలంబించిన అధికారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. మంగళవారం రోజు కోనేరు గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి భీమవరం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలనలో ఉన్న తాసిల్దార్ కు తన వివరణను అందజేసినట్లు సమాచారం ఈ విషయమై అల్లంపూర్ ఎంపీడీవో గోవిందరావును వివరణ అడుగగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గత నెల 28వ తేదీన కోనేరు గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి కొన్ని అనివార్య కారణాలవల్ల బ్యానరు నీరు కుర్చీలు ఏర్పాటు చేయలేకపోయారని అలంపూర్ తాసిల్దార్ మంజుల ఆ గ్రామాన్ని సందర్శించిన సందర్భంలో అల్లంపూర్ తాసిల్దార్ పంచాయతీ కార్యదర్శి వివరణ కోరడం జరిగిందని ఆమెకు తాసిల్దార్ మెమో జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ విషయమై తాసిల్దార్ మంజులను వివరణ కోరగా నేను చాలా బిజీగా ఉన్నానని సూర్య విలేకరి కి తెలిపారు.

## ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న ఐజ బిఆర్ఎస్ నాయకులు



**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో 9వ వార్డు నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మకమైన అభయ హస్తం ప్రజాపాలన కార్యక్రమంలో అభయహస్తం స్కీం ద్వారా మహాలక్ష్మి,రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకం, మొదలగు పథకాలకు మంగళవారం ఐజ పట్టణ కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ఆవరణలో దరఖాస్తులను స్వీకరించారు. ఈ ప్రజా పాలన కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దగ్గర ఉండి ప్రారంభించారు. అనంతరం బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలో ఏది ఉన్నా కానీ ప్రజలకు మేలు చేకూర్చే అది మంచి పద్ధతే అని కచ్చితంగా ప్రజలు ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజ మున్సిపాలిటీ చైర్మన్ చిన్నదేవన్న, వైస్ చైర్మన్ మాల నరసింహులు, మున్సిపాలిటీ కమిషనర్ నిత్యానంద, మున్సిపాలిటీ ఏఈ గోపాల్, ఇతర బిఆర్ఎస్ నాయకులు చాకలి హుస్సేన్, ఎండి కాజా నేస వెంకటేష్ మాజీ బోయ లక్ష్మన్న కార్యకర్తలు ఉన్నారు.

## బాల రాముడి అక్షింతలను సద్వినియోగం చేసుకోండి

### - యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి నారాయణ నాయక్




**రాజాపూర్, మేజర్‌న్యూస్:** ఈనెల 22న అయోధ్య రామాలయ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురస్కరించుకుని అయోధ్య నుంచి వచ్చిన బాలరాముడి అక్షింతలను మంగళవారం రాజాపూర్ మండలంలోని సింగమ్మగూడ, రాయికుంట తండా, కేశ్యా నాయక తండా, ఇస్లావత్ తండా, అంజమ్మ తండా, పలుతండాలలో ఇంటింటికి తిరిగి బాలరాముడి అక్షింతలు అందజేసినట్లు యువజన కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నారాయణ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా నారాయణ నాయక్ మాట్లాడుతూ పాలనాధక్షుడైన అయోధ్య రాముడిని ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకుని ధర్మం, న్యాయం నాలుగు పాదాలుగా నడిపించాలని కోరారు. అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవాన్ని పురష్కరించుకుని శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ దేశ వ్యాప్తంగా చేపట్టిన జన సంపర్క అభియాన్ కార్యక్రమంలో భాగంగా అయోధ్య బాలరాముని అక్షింతలు ప్రతి ఒక్కరికి చేరుతున్నాయని వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నారాయణ నాయక్ కోరారు. కార్యక్రమంలో రవి నాయక్, సునిల్, ప్రభు, శివ, రమేష్, నరేష్, శ్రీనివాస్, గోపాల్ తదితరులు ఉన్నారు.

## తల్లితండ్రులను కాపాడుకోవడం నైతిక బాధ్యత

### - సీనియర్ సిటిజన్ కాన్ఫడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్య



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** తల్లితండ్రులను కాపాడుకోవడం ప్రజలందరి నైతిక బాధ్యత అని తెలంగాణ సీనియర్ సిటిజన్ కాన్ఫడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్య అన్నారు. మంగళవారం నవాబుపేట మండల సీనియర్ సిటిజన్ ఫోరం రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆయన ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయనమట్లాడారు.ఈ సందర్భంగా 2007 సంవత్సరం నుంచి వృద్ధుల రక్షణకై ప్రస్తుతం ఉన్న చట్టాన్ని మరింత కఠినతరం కావల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ప్రస్తుత సమాజంలో పిల్లలు తమ తల్లితండ్రుల నిర్వాహణ, సంక్షేమం విస్మరించి వేదింపులకు గురిచేస్తున్నారని, ప్రేమ, ఆప్యాయతలకు దూరమై వృద్ధాప్యంలో కుమిలిపోతున్నారని కేవలం పోషణా భారానికి భరణం చెల్లించి చేతులు దులుపుకుంటున్నారని ఆయన ఆవేదన చెందారు. వృద్ధుల జీవితం, ఆస్తుల రక్షణ కోసం సరళమైన, వేగవంతమైన అధికార యంత్రాగాన్ని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ,నవాబుపేట సర్పంచ్ గోపాల్ గౌడ్,నవాబుపేట ఫోరం అధ్యక్షుడు చిగుళపల్లి నర్సింహులు,ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, వెంకటేశ్వరప్ప, మహబూబ్ నగర్ సీనియర్ సిటిజన్ ఫోరం ప్రధాన కార్యదర్శి నాగభూషణం, పొద్దుటూరి ఎల్లారెడ్డి, ఎ.రాజసింహుడు,వృద్ధుల సంక్షేమ కార్యాలయ సూపరెండెంట్ అనురాధ, వృద్ధుల సంరక్షణ 14567 క్షేత్రస్థాయి అధికారి నాగరాజు తదితర గ్రామాల సర్పంచ్‌లు పాల్గొని ప్రసంగించారు.

## ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లు రవిలను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





**రాజాపూర్, మేజర్ న్యూస్ :** దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే మల్లు రవిలను మంగళవారం రాజాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేస్తూ శాలు వాలతో వారిని ఘనంగా సన్మానించా రు. మండల కేంద్రానికి వచ్చిన వారు ఇరువురిని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## రామ మందిర అక్షింతల ఊరేగింపు



**వెల్దండ మేజర్ న్యూస్:** అయోధ్యలో భవ్యమైన రామ మందిర ప్రాణ ప్రతిష్ట సందర్భంగా విశ్వవ్యాప్తంగా. జరిగే రామ పూజిత అక్షింతల మహోత్సవంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనంపై అక్షింతలతో కూడిన కలశాన్ని పురవీధుల గుండా కీర్తనలు భజనలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులకు. అక్షింతలు కలశాలను అందజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూపతిరెడ్డి. జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రామకృష్ణ. బిజెపి మండల అధ్యక్షులు విజేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు చిందం కృష్ణయ్య. ఆర్ఎస్ఎస్ నాయకులు వేణు. శ్రీధర్. రాము, ఉమేష్, రామాచారి, సింగిల్ విండో డైరెక్టర్లు రాజేందర్ రెడ్డి, వెంకటయ్య గౌడ్, ఉప సర్పంచ్ నిరంజన్, నాయకులు, యాదగిరి, పాండు, ఆంజనేయులు, రమేష్, విష్ణు, విజయ్, రమేష్, శ్రీశైలం, రఘు, రామభక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఐజలో స్మశాన వాటిక కంప చెట్లను తొలగించిన మున్సిపల్ అధికారులు



**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఐజ పురపాలక పరిధిలోని మూడవ వార్డు నందు గల యస్సి కాలనీ స్మశాన వాటికలో పెరిగిన పిచ్చి మొక్కలు కంప చెట్లను మంగళవారం మున్సిపల్ చైర్మన్ దగ్గర ఉండి జెసిబి తో తీసివేయించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ పట్టణంలోని అన్ని స్మశాన వాటికలలో అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగింది అని మంగళవారం ఎస్సీ కాలనీకి సంబంధించిన స్మశానవాటికలు కంప చెట్లు పెరిగి పార్థివ దేహనం కననంకు ఇబ్బందులు తలెత్తునడంతో గమనించిన చైర్మన్ మంగళవారం పూర్తిగా కంపచెట్లను తొలగించడం జరిగినది ఇంకా అన్ని రకాల సౌకర్యాలు స్మశానం దగ్గర కల్పిస్తామని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ వెంట వైస్ చైర్మన్ మాల నరసింహులు, మున్సిపల్ కమిషనర్ నిత్యానంద, అసిస్టెంట్ ఇంజనీర్ గోపాల్, మేనేజర్ రాజేష్ కుమార్, నాయకులు ఖాజా మోయునుద్దీన్, బోయ లక్ష్మన్న తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి రెండు లక్షలు

**గోపాలపేట మేజర్న్యూస్:** మండలం పోలికపాడు గ్రామానికి చెందిన వడ్డేమాన్ లక్ష్మయ్య కుటుంబానికి రెండు లక్షల ఎల్ఓసి ప్రభుత్వం నుంచి మంజూరు అయిందని మాజీ సర్పంచ్ సత్య శిలా రెడ్డి తెలిపారు గ్రామానికి చెందిన చెన్నమ్మ కు అనారోగ్యంతో బాధపడుతుందని సర్పంచ్ సత్య శిలా రెడ్డి ఎమ్మెల్యే మెగా రెడ్డి దృష్టికి తీసుకురావడంతో స్పందించి మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు మంజూరు చేయించినందుకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

## కుటుంబ కలహాలతో యువతి ఆత్మహత్య : కేసు నమోదు



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన కుకుడాల ఉషశ్రీ అనే యువతి మంగళవారం కుటుంబ కలహాలతో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన కుకుడాల మహేష్ కు వనపర్తి జిల్లాలోని కుమ్మరోనిపల్లి పల్లి గ్రామానికి చెందిన ఉషశ్రీ ని మూడు సంవత్సరాల క్రితం ఇచ్చి వివాహం చేశారు. గత కొంతకాలంగా కుటుంబ కలహాలతో విసుకు చెంది ఆత్మహత్యకు పాల్పడింది. ఉషశ్రీ కి సంవత్సరానికి పైబడిన చిన్నారి పాప కలదు. ఆత్మహత్యకు పాల్పడిన యువతి కుటుంబ సభ్యులు యువతీ మృతి పై భర్త కుటుంబ సభ్యులే కారణమంటూ ఆందోళన వ్యక్తం చేశారు. యువతి ఆత్మహత్య గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కురుమూర్తి తెలిపారు.

## మానసిక వత్తిడి నియంత్రణపై కార్యక్రమం

**మహబూబ్నగర్ పియు మేజర్న్యూస్:** నేడు పాలమూరు యూనివర్సిటీ పీజీ కాలేజీలో క్రీడా మైదానంలో పీజీ మొదటి సంవత్సర విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు మంగళవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా ఉపకులపతి రాథోడ్,రిజిస్ట్రార్ గిరిజ మంగతాయారు, ప్రముఖ సైకాలోజిస్ట్ వీరేందర్ హాజరువుతారని ప్రిన్సిపాల్ డా చంద్రకిరణ్ తెలిపారు. కార్యక్రమం లో మొదటి సంవత్సర విద్యార్థులకు యూనివర్సిటీ పరిస్థితులకు ఎలా అలవాటు పడాలో, ఒత్తిడి ని ఎలా ఎదుర్కోవాలో, స్కిల్స్ ఎలా పెంచుకోవాలనె విషయాలు చర్చిస్తారని తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలు నివారించాలి : ఎస్సై శ్రీనివాసులు



**లింగాల, మేజర్న్యూస్:** రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వాటిని అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని ఎస్సై శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ఎస్సై శ్రీనివాసులు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్పెషల్ వెహికల్స్ చెకింగ్ చేపడుతున్నట్లు తెలిపారు. వాహనదారులు హెల్మెట్ ,లైసెన్సు, ఇన్సూరెన్స్ , ఫుల్ నెంబర్ ప్లేట్లు కలిగి ఉండాలని సూచించారు. వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకొని పాటిస్తే అప్పుడు ఎటువంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. నిబంధన ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని భారీ ఎత్తున జరిమానాలు కట్టాల్సి ఉంటుందన్నారు. ఏ ఏ తప్పుకు ఎంత జరిమానా పడుతుందో తెలుసుకుంటే ఆ తప్పు చేయకుండా ఉండవచ్చునని సూచించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే వెయ్యి రూపాయలు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే రూ.500 జరిమాన పడుతుందన్నారు. ఓవర్ స్పీడ్ తో వాహనం నడిపితే రు. వెయ్యి నుండి 20వేల వరకు, అల్కహాల్ తాగి వాహనం నడిపితే 10వేలు జరిమానా చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. లైసెన్స్ రూల్స్ బ్రేక్ చేస్తే ఏకంగా రు. 25 వేల నుండి లక్ష రూపాయల వరకు జరిమానా పడుతుందన్నారు. కమర్షియల్ వాహనాలు ఓవర్ లోడింగ్ కు 2వేల నుండి 20వేల వరకు జరిమానా పడుతుందన్నారు. ప్యాసింజర్ వెహికల్స్ ఓవర్ లోడింగ్ అయితే అదనంగా ఉన్న ఒక్కొక్కరికి వెయ్యి చొప్పున జరిమానా చెల్లించుకోవాలి. కారులో సీటు బెల్టు పెట్టుకోకపోతే వేయి రూపాయలు ఫైన్, బైక్, స్కూటర్ మీద ఇద్దరి కన్నా ఎక్కువ మంది వెళితే రు. 1200లతో పాటు మూడు నెలల పాటు లైసెన్సు రద్దు చేయబడుతుందన్నారు. హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే దు. 100 జరిమానా, మూడు నెలల పాటు లైసెన్సు రద్దు కావచ్చు. అంబులెన్స్ కు దారి ఇవ్వకపోతే రు.10వేలు పడుతుందని, ఇన్సూరెన్స్ లేకుండా వాహనం నడిపితే రు. 2వేలు కట్టాల్సి ఉంటుందన్నారు. బస్సుల్లో టికెట్ లేకుండా ప్రయాణం సాగిస్తే 500 రూపాయలు జరిమానా విధిస్తారన్నారు. పిల్లలకు వాహనం ఇచ్చిన ఏదైనా ప్రమాదం జరిగినా అప్పుడు వాహన యజమాని తో ప్ప ప్రోత్సహించిన వారికి కూడా జైలు శిక్ష పడే ఛాన్స్ ఉందని, వాహనం రిజిస్ట్రేషన్ రద్దు కావచ్చు అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించకుండా తగు జాగ్రత్తలు పాటించడం వల్ల రోడ్డు ప్రమాదం నివారించవచ్చునని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించి సురక్షితంగా ప్రయాణం సాగించాలని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. వాహనాలపై ఉన్న పెండింగ్ చాలన్లపై డిస్కౌంట్ ఉంది కావున అన్ని చాలాన్లు క్లియర్ చేసుకోవాలని సూచించారు.

## మన్నే వెంకట్రామిరెడ్డి ప్రథమ వర్ధంతిలో పాల్గొన్న రాజాపూర్ మండల నాయకులు





**రాజాపూర్, మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా పార్లమెంటు సభ్యులు మన్నే శ్రీనివాసరెడ్డి సోదరుడు, మన్నే జీవన్ రెడ్డి తండ్రి అయిన మన్నే వెంకట్రామిరెడ్డి ప్రథమ వర్ధంతి లో రాజాపూర్ మండలంలోని పలు పార్టీలకు చెందిన నాయకులు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. నవాబుపేట్ మండలంలోని గురుకుంట గ్రామంలో నిర్వహించిన ఆయన ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో వారు పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్, కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలియదున్నమంటే కాలుస్తున్నారు

### - కలియదున్నితే ప్రయోజనం... తగులపెడితే ప్రమాదం



**ఉండవెల్లి మేజర్ న్యూస్ :** ప్రస్తుతం రైతులు యాసంగి సాగుకు భూములను సిద్ధం చేస్తున్నారు. వానకాలం పంటల కోతలు ముగిస్తున్నాయి.ఇప్పటికే వరి, పత్తి పంట చివరి దశలో ఉండగా పలు చోట్ల పంటను తొలగిస్తున్నారు. కూలీల కొరత వేధిస్తుండటంతో తలకు మించిన భారమవుతుంది. ఇదే క్రమంలో చాలామంది పంట అవశేషాలను తగలపెడుతూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. వరి మొదలు పత్తి, మొక్కజొన్న కట్టె తదితరాలను భూమిలో కలియదున్నే యంత్రాలు అందుబాటులోకి వచ్చాయి. యాంత్రికరణ సాగు దిశగా ప్రభుత్వాలు పటిష్ట చర్యలు చెప్పటాల్సిన అవసరం ఉంది.వాటిని విస్తృతంగా రైతులకు చేరువ చేయాలి. పంట వ్యర్థాల దహనం సమస్య తగ్గుతుంది. కూలీల కొరత వల్ల రైతులు యంత్రాల సాయంతో పంట కోతలు సాగిస్తున్నారు. అవగాహన లేమితో పంట వ్యర్థాలకు నిప్పు పెట్టడంతో మిత్ర పురుగులు నశిస్తున్నాయి. పంటలపై చీడపీడల ఉత్పత్తి పెరుగుతుంది. కలియ దున్నితే భూసారం పెరగడంతోపాటు సారవంతంగా మారుతుంది. లోతు దుక్కులతో వ్యర్థాలు భూమిలో కలిసిపో యిసేంద్రీయ ఎరువుగా తయారవుతుంది. దీంతో పంటల ఎదుగుదలకు కావాల్సిన చక్కటి పోషకాలు అందుతాయి. వ్యర్థాలకు నిప్పు పెడుతున్న క్రమంలో ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణాలు కోల్పోతున్న ఘటనలున్నాయి. ఆ సమయంలో ఈదురు గాలులు అధికమై వాయు కాలుష్యం పెరిగి వాతావరణం సైతం కలుషితమవుతుందని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. వాయు కాలుష్యం కారణంగా దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించినప్పుడే క్షేత్రస్థాయిలో మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయి పశుసంపద తగ్గుతుండటంతో పాటు పశుగ్రాసం అవసరం అంతంత మాత్రమే ఇందుకు కారణం.

## అయ్యప్ప మాలాధారణ దీక్షతో హృదయం పవిత్రంగా మారుతుంది : జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** అయ్యప్ప మాలాధారణ దీక్షతో హృదయం పవిత్రంగా మారుతుందని, భక్తిభావం అలవర్చుకున్నప్పుడే శాంతియుత సమాజం నెలకొంటుందని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చంద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాజాపూర్ మండలంలోని రంగారెడ్డిగూడ గ్రామ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తిభావం అలవర్చుకున్నప్పుడే శాంతియుత సమాజం నెలకొంటుందని, ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలుగుతూ సమాజంలో చెడుకు దూరంగా ఉంటూ మంచి మార్గాన పయనించాలని కోరారు. అనంతరం అయ్యప్ప స్వాములు ఇరుముడి కట్టుకుని శబరి కొండకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు రంగారెడ్డిగూడ గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## ఇంటింటికి ఆరు గ్యారంటీల కార్యక్రమం



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల్ తాటిపాముల గ్రామంలో ఆరు గ్యారంటీ భాగంగా పంచాయతీ సెక్రెటరీ ఆశ వర్కర్లు అంగన్వాడీలు అందరు కలిసి సమన్వయంగా గ్రామంలో తిరిగి ప్రతి ఇంటికి గ్యారెంటీ పత్రాలను అప్పజెప్పి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా గ్రామంలో 8 కౌంటర్లు ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారంగా అన్ని గ్యారెంటీలను అమలు చేసుకునే విధంగా చేస్తుంది. ఎమ్మెల్యే కి ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బంది కలగనీయకుండా అందరు సమన్వయంగా ప్రజలు అధికారులు సమన్వాయం చేసుకొని ప్రజలు ఇచ్చిన ప్రతి ఒక్క దరఖాస్తును తీసుకొని ప్రజలకు అండగా ఉండాలని ఏర్పాటు చేయాలని అధికారులు వినిపించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి రాములు యాదవ్, గ్రామ అధ్యక్షులు బోయ కురుమన్న సింగల్గుండో డైరెక్టర్ వాసుదేవ రెడ్డి, ఎంపీటీసీ పర్వతమ్మ సుఖ్య నాయక్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలరాజు, ఎస్టీ సెల్ నాయకులు రైతు కమిటీ గ్రామ అధ్యక్షుడు ఎల్లస్వామి, ఎన్ ఎస్ వై ప్రెసిడెంట్ గ్రామ బాలరాజు గ్రామ యువ నాయకులు కాంగ్రెస్ యాదగిరి వాడు నెంబర్లు ఆంజనేయులు రాములు తెలుగు బార్లాజు రాములు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఐపీఎల్ (అయిజ ప్రీమియర్ లీగ్) ప్రీమియర్ లీగ్ క్రికెట్ ఎనిమిదో సీజన్ దుస్తుల ప్రదర్శన



**అయిజ మేజర్‌న్యూస్ :** తిక్కవీరేశ్వర స్వామి ఆట స్థలంలో ప్రతి సంవత్సరం అయిజ ప్రీమియర్ లీగ్ ను నిర్వహిస్తున్న నిర్వాహకులు ఈ సంవత్సరం కూడా లీవును నిర్వహిస్తున్న సందర్భంగా లీడ్ కు సంబంధించిన డ్రెస్ ను మంగళవారం స్పాన్సర్స్ ఐజ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాస్టర్ మధు కుమార్ టిఎఫ్ఐ టీంకు స్పాన్సర్ చేసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వై శివ, సి నాగరాజు, కేలు వెంకటేష్, హరికృష్ణ, చిన్న, మహేష్, రాజు, పట్టికే రాజు, మౌల, ఉదయ్, రాము, అక్షయ్, దేవ, అజయ్, దినకర్, రమేష్,వై వెంకటేష్,వీరేష్, చంటి, మహేందర్, హరీష్ ఇతర క్రీడాకారులు ఉన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ



**నవాబ్‌పేట మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకా లు అమలు చేసేందుకు ప్రజా పాలన కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులతో ఆరు గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేసేందుకు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. లింగం పల్లి అమ్మాపూర్ గ్రామ పంచాయతీ లలో లబ్ధిదారులతో స్పెషల్ ఆఫీసర్ కృష్ణ కిషోర్ ఆధ్వర్యంలో దరఖాస్తులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాండురంగ రెడ్డి ఉప సర్పంచ్ పద్మనాభ రెడ్డి సెక్రటరీ అనురాధ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడుని పరామర్శించిన నేతలు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** ఇటీవల తనను భాను ప్రకాష్ రెడ్డి మృతి పట్ల దిగ్భ్రాంతితో ఉన్న మిడ్జిల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్వాల్ రెడ్డి కుటుంబాన్ని మంగళవారం సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు మాజీ ఎమ్మెల్యే చెల్లా వంశీచంద్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఏమి రెడ్డి భగవాన్ రెడ్డి పరామర్శించి ఓదార్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీల అమలుకు శ్రీకారం



**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** మక్తల్ మండల పరిధిలోని పంచదేవ్ పహాడ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభయహస్తం ఆరు గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుడుతున్న సందర్భంగా మక్తల్ యంపీపీ వనజమ్మ దత్తు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అన్నారు. అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మీ యొక్క ఆరుగారంటీలు అప్లికేషన్ ఫారంలను తీసుకుంటారని యంపీపీ వనజ దత్తు, అన్నారు. ఈ కార్యక్రమంలో పసుపుల సర్పంచు దత్తప్ప, వార్డు మెంబర్ జె.జగదీష్, యు.తాయప్ప,వి. ఆంజనేయులు,వి. వెంకటయ్య,వి. రాజు, బి.శివ గ్రామస్తులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు మృతి

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై రమేష్ తెలిపిన వివరాలు సోమవారం రాత్రి వాచ్ డ్యూటీలో ఉన్న శ్రీనివాసులు 9:30గంటల ప్రాంతంలో సెల్‌ఫోన్ మాట్లాడుతూ ఎదురుగా ఉన్న టేబుల్‌పైపడిపోయినట్లు ఎస్సై వెల్లడించారు. గమనించిన సిబ్బంది వెంటనే పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం ఎల్బీనగర్ లోని కామినేని ఆసుపత్రికి తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు మృతి చెందినట్లు ఎస్సై రమేష్ తెలిపారు. శ్రీనివాసులు స్వగ్రామం నాగర్ కర్నూల్ జిల్లా తూడుకుర్తి మండలం, మృతుడు శ్రీనివాసులు కు భార్య, కూతురు ఉన్నట్లు ఎస్సై రమేష్ పేర్కొన్నారు.

## ప్రజా పాలన దరఖాస్తులను ప్రజలకు అందుబాటులో ఉంచాలి : పేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష




**మరికల్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన అభయ హస్తం, ప్రజా పాలన దరఖాస్తులను వార్డు, గ్రామ సభలలో ప్రజలకు అందుబాటులో ఉంచాలని నారాయణ పేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం నారాయణ పేట మండలంలోని చిన్నజట్రం, ధన్వాడ మండలంలోని కంసాన్ పల్లి, మరికల్ మండలంలోని పస్పుల, అప్పంపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న ప్రజా పాలన గ్రామ సభలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఆయా గ్రామ సభల్లో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు దరఖాస్తు పత్రాల కోసం బయటి వ్యక్తులను ఆశ్రయి%శీ%చకుండా అధికారులు దరఖాస్తు పత్రాలను ప్రజలకు అందుబాటులో ఉంచుతూ ఉచితంగా అందజేయాలని ఆదేశించారు. గ్రామ సభల్లో 5 గ్యారెంటీ పథకాల కోసమే కాకుండా ఇంకా వేరే సమస్యల గురించి ఏమైనా దరఖాస్తులు వస్తున్నాయా అని అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఒక్క దరఖాస్తు సరి చూసుకుని తీసుకునే వరకు ఎంత సమయం పడుతుందని, గ్యాస్ సిలిండర్ కోసం దరఖాస్తు పత్రంలో కనెక్షన్ నంబర్ రాస్తున్నారా ? కంపెనీ పేరు రాస్తున్నారా అని అడిగారు. సాయంత్రం ఆరు తర్వాత ఏమైనా దరఖాస్తులు వస్తున్నాయా? అని సిబ్బందిని ప్రశ్నించారు. గ్రామ సభల్లో ఎక్కువగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు వస్తున్నాయని అధికారులు కలెక్టర్ కు తెలిపారు. అయితే ప్రజా పాలన దరఖాస్తు పత్రం ఇచ్చిన తర్వాత ఎలాంటి స్టాంపు లేకుండా ఇస్తున్నారని క%శీ%సాన్ పల్లి గ్రామ సభలో ఓ దరఖాస్తుదారుడు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, గ్రామపంచాయతీ కార్యాలయం స్టాంపు వేసి రశీదు ఇవ్వాలని కలెక్టర్ అక్కడి అధికారిని ఆదేశించారు. ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తు పత్రాలను సాయ%శీ%త్రం ఎక్కడి తీసుకెళ్తున్నారని కలెక్టర్ అడగడంతో, అన్ని గ్రామాల నుంచి సేకరించిన పత్రాలను ఆయా మండలాల ఎంపిడిఓ కార్యాలయాలకు తీసుకెళ్తున్నామని అక్కడి సిబ్బ%శీ%ది కలెక్టర్ కు తెలిపారు. రైతు భరోసా పథకానికి సంబంధించిన పట్టాదారు పాసు పుస్తక%శీ% జిరాక్స్ కాపీ దరఖాస్తు పత్రంతో పాటు జత చేసి ఇవ్వాలని మరికల్ మండలం అప్పంపల్లి గ్రామసభలో అక్కడి దరఖాస్తు దారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమాల్లో పసుపుల సర్పంచ్ పెద్ద మాలే మహాదేవి, ఎంపీటీసీ జయమ్మ, డి నరసింగప్ప, రాజు, రవికుమార్ గౌడ్, జె శ్రీను, ఆటో నరసింహులు, రమేష్, నారాయణ, డీలర్ నరసింహులు, అంగన్వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు, బుక్ కీపర్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ పథకాలను వినియోగించుకోండి : బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె తిరుపతి



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమ%శీ% మంగళవారం మండల కేంద్రంతో పాటు వేముల, వెలుగ్మోల గ్రామాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్ర బ్యాంక్ మేనేజర్ నోడల్ ఆఫీసర్ రాజశేఖర్, వేముల సర్పంచ్ జంగయ్య ,పంచాయతీ కార్యదర్శులు, హెల్త్ సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్స్, గ్యాస్ ఏజెన్సీ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అందజేస్తోందని, వీటిపై గ్రామీణ స్థాయిలో చాలా మందికి అవగాహన లేకపోవడం వల్ల లబ్ధి చేకూరడం లేదని కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, వాటి ఉపయోగాలు, ఎవరు వీటికి అర్హులు అనే పూర్తి సమాచారాన్ని అట్టడుగు స్థాయి వర్గాల ప్రజలకు వివరంగా చెప్పేందుకే ఈ కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. నిరుపేదల ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రణాళికలు, చర్యలను వివరించేందుకు వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను రూపొందించిందన్నారు. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సురక్ష భీమా, ఆయుష్మాన్ భారత్, ఉజ్వల, సుకన్య సంవృద్ధి యోజన మరియు వివిధ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు గ్రామాలలోని లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకున్న ప్రజలు



**రేవల్లి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం ఎన్నికల్లో భాగంగా ఇచ్చినటువంటి హామీ ఆరు గ్యారెంటీల పథకాల కోసం ప్రజలు ఆశావా దృక్పథంతో భారీగా స్పందిస్తున్నట్టు అధికారులు తెలిపారు మంగళవారం కేశంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని మండల ఎంపీపీ సేనాపతి, కాంగ్రెస్ నాయకుడు నాగపూర్ మాజీ ఎంపీటీసీ కరుణాకర్ రెడ్డి అన్నారు. కేశంపేట్ గ్రామం తోపాటు, కేశంపేట్ పాత తండా గ్రామ పంచాయతీలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ దేశ్య నాయక్ అధ్యక్షత వహించారు. రేవల్లి తహసిల్దార్ లక్ష్మీదేవి, రేవల్లి ఎంపీడీవో సుజాత తో కలిసి ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల నుండి కేశంపేట్ గ్రామంలో 329 కుటుంబాలకు గాను 422 దరఖాస్తులు వచ్చాయని, కేశంపేట పాత తండా గ్రామపంచాయతీ పరిధిలో 232 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు . దరఖాస్తులు చేసుకొని వారు ఇంకా ఎవరైనా ఉంటే వారు మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, ఇతర సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాల్లో ఈ నెల 6 వరకు ప్రజాపాలన కార్యక్రమం కొనసాగుతుదని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్స్, ఆరోగ్య సిబ్బంది,విద్యుత్ అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి విశ్రాంత ఉపాధ్యాయిని చేయూత



**లింగాల, మేజర్ న్యూస్ :** బడుగు, బలహీన వర్గా లకు చెందిన పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలను కల్పించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తూ విద్యాభివృద్ధికి చేయూత నందించడానికి దాతలు ముందుకు రావడం ఆదర్శనీయమని సర్పంచ్ రవిశంకర్ అన్నారు. విశ్రాంత ఉపాధ్యాయిని ఖుద్రతున్నీస్సా బేగం పాఠశాలకు రు. 15 వేల విలువ చేసే అహుజా మైక్ సెట్ గ్రీన్ బ్లాక్ బోర్డ్ వితరణ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం తాహెర్ పాషా మాట్లాడుతూ 317 జీవో ప్రకారం రంగారెడ్డి జిల్లా కొత్తూరు హై స్కూల్ నుండి బదిలీపై అంబటిపల్లి హై స్కూల్ కు స్కూల్ అసిస్టెంట్ పండితురాలుగా ఖుద్రతున్నీస్సా బేగం విధులు నిర్వహిస్తూ గత సంవత్సరము జూలైలో రిటైర్ అయ్యారని తెలిపారు. తాను పనిచేసిన పాఠశాల పై మమకారంతో పేద విద్యార్థులు చదువులో రాణించాలనే ఉద్దేశంతో విద్యార్థుల ఉన్నతికి తోడ్పాటునందిస్తూ సేవా దృక్పథంతో ముందుకు రావడం స్ఫూర్తిదాయకమన్నారు. అవకాశాలు వస్తున్నాయని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. సర్పంచ్ రవిశంకర్ ఎస్ఎంసి చైర్మన్ సాగరా బేగం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో పాల్గొన్న అధికారులు



**అలంపూర్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరోగ్యారంటీలను అమలు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేయడంతో మంగళవారం రోజు అల్లంపూర్ మున్సిపాలిటీలోని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య చైర్ పర్సన్ మనోరమ అధ్యక్షతనలో మూడవ వార్డు కౌన్సిలర్ జయలక్ష్మి నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఇంతియాజ్ అలీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మనోరమా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో ఆయా కాలనీకి చెందిన ప్రజలు తమ తమ యొక్క అర్హత కలిగిన పథకాలకు దరఖాస్తులలో నమోదు సమర్పించాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క పేద మహిళ సద్వినియోగం చేసుకొని వారి వార్డులలో ఏర్పాటుచేసిన ప్రజా పాలనలో పాల్గొన్న అధికారులకు దరఖాస్తులు ఇవ్వాలని చైర్పర్సన్ తెలిపారు. ఇలాంటి మంచి అవకాశాన్ని ఏ ఒక్క పేద మహిళలు ప్రజలు వదులుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో వారికి ప్రవేశపెట్టిన పథకాలను దరఖాస్తు ఫారాలలో నమోదు చేసుకొని అధికారులకు ఇచ్చి ప్రభుత్వం ప్రకటించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చైర్పర్సన్ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు సుదర్శన్ గౌడ్ మున్సి మున్సిపల్ సిబ్బంది షరీఫ్ అహ్మద్ నారాయణ మద్దిలేటి పోలీస్ హెడ్ కానిస్టేబుల్ సుమన్ బాబు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొప్పునూర్ గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమం

### - వనపర్తి జిల్లా అడిషన్‌ల్ కలెక్టర్ తిరుపతి రావు



**చిన్నంబావి మేజర్‌న్యూస్:** నేడు చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశానుసారం నేడు కొప్పునూరు గ్రామంలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాని ప్రారంభించిన చిన్నంబావి మండల ఎంపీడీఓ రావినారాయణ ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాని సందర్భించి దరఖాస్తులను పరిశీలించిన వనపర్తి జిల్లా అడిషన్‌ల్ కలెక్టర్ తిరుపతి రావు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బీచుపల్లి యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అభయ హస్తం గ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరూ మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, జంగా బీచుపల్లి యాదవ్, బంకిమీది రమణారెడ్డి, బంకిమీది చక్రధర్ రెడ్డి, కాశన్న యాదవ్, వడ్డేమాన్ బిచ్చన్న, ఇంద్రసేనారెడ్డి, కాంతారెడ్డి, నంది శేఖర్ రెడ్డి, కేసిరెడ్డి శ్రీనివాసు, తగరం రవి వర్మ, వడ్డేమాన్ విష్ణు వర్మ, వడ్డేమాన్ విజయ్, తలారి సాంబ, తగరం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకులకై దరఖాస్తుల ఆహ్వానం

**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డులో గల ప్రభుత్వ డిగ్రీ %డ% పి జి (ఆర్ట్స్ అండ్ కామర్స్) కళాశాల యందు కామర్స్ బోధించుటకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు పీజీలో కనీసం 55 శాతం మరియు ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు పీజీలో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి, %జూ. ఫ్లు% లేదా %చీజు/రాజు% గాని అర్హత కలిగి ఉండాలి . బోధన అనుభవం గల వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుంది. ఆసక్తి గల అభ్యర్థులు జిరాక్స్ (%రోవర్వం%) సర్టిఫికెట్స్‌తో తేది 05.01.2024 వరకు కళాశాలలో దరఖాస్తు చేసుకోగలరని కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఐస్ క్రీం కేంద్రాలపై చర్యలు తీసుకోవాలి

**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలో ఏలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా ఐస్క్రీమ్ కేంద్రాలు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కౌన్సిలర్ బాలు నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో అధికారులను కోరారు. ఐస్ క్రీమ్ తయారీ కేంద్రాల నిర్వాహకులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు, పిల్లలు, పెద్దలు ఐస్ క్రీమ్ లను అమితంగా ఇష్టపడతారు వారి అలవాటును ఆసరాగా చేసుకొని ఐస్ క్రీమ్ తయారీ కేంద్రాల నిర్వాహకులు సొమ్ము చేసుకుంటూ నిబంధనలను పట్టించుకోవడంలేదని బాలు నాయక్ మండిపడ్డారు, ఐస్ క్రీమ్ తయారీలో శుద్ధ జలాన్ని వాడడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ఐస్ క్రీమ్ తయారీదారులపై చర్యలు తీసుకొని ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా తగు చర్యలు తీసుకోవాలని బాలునాయక్ కోరారు. లేనిపక్షంలో విషయంపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తానన్నారు.

## సీఎంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో పుష్ప గుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా సీఎం తో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గంలోని అభివృద్ధి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యమంత్రి ప్రత్యేక నిధులతో చేపట్టే అభివృద్ధి అంశాలపై, ఖిల్లా ఘనపురం గణపసముద్రంలో భూములు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం, అదేవిధంగా బుద్ధారం రిజర్వాయర్ ఏర్పాట్లు భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారులపై సీఎం తో చర్చించారు. భూములు కోల్పోయిన రైతులను ప్రత్యేకంగా గుర్తించి వారికి తగిన రీతిలో సహాయ, సహకారాలు అందిద్దామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. వనపర్తి నియోజకవర్గం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎలాంటి సహకారాలు కావాలన్నా ఎల్లవేళలా అండగా ఉంటానని ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం పట్ల ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజా పాలన గ్రామసభలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### - అన్ని కౌంటర్లలో సిబ్బంది పూర్తి స్థాయిలో హాజరై దరఖాస్తులు స్వీకరించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** గ్రామ, పట్టణ స్థాయిలో ప్రజా పాలనకై ఏర్పాటు చేసిన అన్ని కౌంటర్లలో పూర్తిస్థాయిలో సిబ్బంది ఉండి దరఖాస్తులు స్వీకరిస్తుండడం జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం అయన మహబూబ్‌నగర్ గ్రామీణ మండలం తువ్వగడ్డ తండాలో గ్రామసభకు హాజరై అక్కడ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం మహబూబ్ నగర్ మున్సిపల్ పరిధిలోని ఏనుగొండలో దరఖాస్తుల స్వీకరణను, ఆయా కౌంటర్ల దగ్గరకు వెళ్లి పరిశీలించారు. ప్రజాపాలనలో వివిధ పథకాల కింద చేసుకున్న దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం దరఖాస్తుల స్వీకరిస్తున్న కౌంటర్లలోని బృందాలకుతో మాట్లాడుతూ లబ్ధిదారులు అన్ని కాలమ్స్ పూర్తిగా నింపనట్లయితే వారి సహకారంతో అన్ని కాలం పూర్తిగా నింపి దరఖాస్తుల స్వీకరించాలని చెప్పారు. మంగళవారం వచ్చిన దరఖాస్తుల పై ఆయన అడిగి తెలుసుకున్నారు. మహబూబ్నగర్ ఎంపిడిఓ జ్యోతి, మున్సిపల్‌లో కమిషనర్ ప్రదీప్ కుమార్ జిల్లా కలెక్టర్ ఉన్నారు.

## ఘనంగా శ్రీకాంత్ నాయక్ జన్మదిన శుభాకాంక్షలు

### - శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి



**రాజాపూర్, మేజర్‌న్యూస్:** రాజాపూర్ మండలం మోత్కులకుంట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ నాయక్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మంగళవారం ఉదయం రాజాపూర్ ముఖ్య కూడలిలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి తదితరులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నవాబుపేట్ మండలం గురుకుంట గ్రామానికి వెళ్తున్న ఇరువురు మాజీ మంత్రులు రాజాపూర్ ముఖ్య కూడలిలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొని అనంతరం గురుకుంట గ్రామానికి తరలి వెళ్లారు. అనంతరం భారత రాష్ట్ర సమితి జడ్చర్ల నియోజకవర్గ యువ నాయకులు చించోడు అభిమన్యురెడ్డి శ్రీకాంత్ నాయక్ కు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్, వాల్య నాయక్, యువ నాయకులు వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, రాజాపూర్ సర్పంచ్ బచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ అన్మగల్ల నర్సింలు, రాజపూర్ ఎంపీపీ భర్త సుశీల రమేష్ నాయక్ ఉన్నారు.

## ఉద్యోగస్తుల సౌకర్యార్థం ఏటీఎం ఏర్పాటు - జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**గద్వాల మేజర్ న్యూస్ :** ఉద్యోగస్తుల సౌకర్యార్థం కలెక్టరేట్ సముదాయంలో ఏటీఎం ఉపయోగంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం కల్లెక్టరేట్ సముదాయములో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎటిఎం ను రిజినల్ డైరెక్టర్ కె. నిఖిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ కల్లెక్టరేట్ సముదాయములో ఉన్న వివిధ శాఖల అధికారులు, సిబంది అందరికి ఉపయోగంగా ఉంటుందని ఏటిఎంను ఏర్పాటు చేయడం జరిగిందని, ఉద్యోగులందరికీ సమయం అదా అవుతుందని అన్నారు. అందరు ఏటిఎంను వినియోగించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజినల్ డైరెక్టర్ కె .నిఖిల, రిజినల్ మేనేజర్ ఆర్ సత్యనారాయణ, ఎల్‌డిఎం అయ్యపు రెడ్డి, బ్రాంచ్ మేనేజర్లు ఆర్ జి. యాదవ్, రమాస్మృతి, ఏఓ బద్రప్ప, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌ఎస్కార్ట్‌ను తిరస్కరిస్తూ జడ్చర్ల ఎమ్మెల్యే నిర్ణయం

### - జిల్లా డీఐజీ ఎస్పీ, అడిషనల్ ఎస్పీలకు వినతి పత్రం అందజేత







**రాజాపూర్, మేజర్‌న్యూస్:** పోలీస్‌సేవలను సామాన్య ప్రజలసేవలకు ఉపయోగించండి అంటూ మంగళవారం సాయంత్రం జిల్లా డీఐజీ ఎస్పీ, అడిషనల్ ఎస్పీలను కలిసిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి. అనంతరం వారికి వినతి పత్రం సమర్పించారు. సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ ఎస్కార్ట్ ఉపసంహరించుకోవాలని జిల్లా డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్, ఎస్పీ హర్షవర్ధన్ ను, అడిషనల్ ఎస్పి ఎ. రాములు మంగళవారం సాయంత్రం కలిసి వినతి పత్రం సమర్పించానన్నారు. నియోజకర్గంలో ఎమ్మెల్యేగా ఎక్కడికి వెళ్లినా పోలీసు వాహనాలు ఎస్కార్ట్ గా వస్తున్నాయని సామాన్య ప్రజలకు పోలీసులు సేవలు ఎంతో అవసరం ఉందని తన వాహనం ముందు ఎస్కార్ట్ గా పోలీసులు కేటాయించే సమయాన్ని ప్రజల సమస్యలు పరిష్కరించడంలో శాంతిభద్రతలు కల్పించడంలో వినియోగించాలని కొరారు. పోలీస్ డిపార్ట్మెంట్లో డిమాండ్ కు తగ్గ సిబ్బంది లేనందున తన కోసం ఎస్సైలను, పోలీసులను ఎస్కార్ట్ వాహనాలను ఇకముందు వాడొద్దని జిల్లా డీఐజీ ఎస్పీ, అడిషనల్ ఎస్పీ లను ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కోరారు.

## ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోండి : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**కృష్ణ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం ఆరు గ్యారెంటీలకు అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకొని ఈ ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గురుజాల, కుసుమూర్తి, మురహరిదొడ్డి గ్రామలలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 100 రోజులో ఆరు గ్యారెంటీలు అమలుకు అర్హుల ప్రతి ఒక్కరి ఇంటికి సంక్షేమ పథకాలను అందించాడానికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని అన్నారు. ప్రజా పాలనలో అధికారులు ఇంటి వద్దకు వస్తారని తెలిపారు. కావున అర్హులందరు దరఖాస్తు చేసుకొవాలని తెలిపారు. ఆనంతరం గురుజాల మండల పరిషత్ కన్నడ మీడియం పాఠశాలను సందర్శించి పూర్తి వివరాలు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం గురుజాల 205, కుసుమూర్తి 170, మురహరిదొడ్డి 295 ప్రజాపాలనలో దరఖాస్తులను స్వీకరించిన్నట్లు మండల ప్రత్యేక అధికారి అంజయ్య, తహశీల్దార్ దయాకర్ రెడ్డి, ఎంపిడిఓ యశోదమ్మ, తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ రామన్న, మదన్మోహన్ రెడ్డి, అర్ఐ అమర్నాథ్ రెడ్డి, రాజప్ప గౌడ్, రాకేష్, ఆనంద్ గౌడ్, సర్పంచ్ దేవేంద్రప్ప, లక్ష్మీ నారాయణ గౌడ్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.